PUBLISHED FROM
• HYDERABAD
• KARIMNAGAR
• WARANGAL
• KHAMMAM
• NALGONDA
• MAHABUBNAGAR
• NIZAMABAD

www.ntnews.com
/ntdailyonline

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

పేజీలు: 12+4
Pages: 12+4


హైదరాబాద్ HYDERABAD NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం
FRIDAY
28.3.2025

సంపుటి (Volume): 14
సంచిక (Issue): 292
వెల (Price) రూ.6.50

శుక్రవారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 6-28. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 7-56 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 10-09 వరకు. వర్జ్యం: ఉదయం 6-19 నుంచి ఉదయం 7-45 వరకు. రాహుకాలం: ఉదయం 10-49 నుంచి పగలు 12-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-41 నుంచి ఉదయం 9-30 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-45 నుంచి పగలు 1-34 వరకు. అమృతకాలం: పగలు 2-57 నుంచి సాయంత్రం 4-23 వరకు.




దేశంలో అత్యుత్తమ ముఖ్యమంత్రి ఎవరు? విశ్వసనీయతకు చిరునామాగా నిలిచే నేత ఎవరు? సమకాలీన రాజకీయాల్లో అత్యుత్తమ నాయకత్వ లక్షణాలు ఎవరి సొంతం? అభివృద్ధి, ఆర్థిక ప్రగతి ప్రమాణాల్లో యావత్ దేశంలోనే ఎవరు బెస్ట్ సీఎం?

**ఈ ప్రశ్నలన్నింటికీ ఒక్కటే జవాబు.. కేసీఆర్!**

ఇదెవరో చెప్తున్న మాట కాదు. ఒకరిద్దరి అభిప్రాయం కాదు. కుల, మత, జాతి, వర్గ, ప్రాంత, రాజకీయాలతో సంబంధం లేకుండా.. ఉన్నది ఉన్నట్టుగా, ముక్కుసూటిగా జవాబులిస్తూ సాంకేతిక రంగంలోనూ, సమకాలీన ప్రపంచంలోనూ పెను సంచలనాలకు కారణమైన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' ఘంటాపథంగా చెప్తున్న మాట!

'శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన కేసీఆరే గొప్ప నాయకుడు' అంటున్నది గ్రోక్. 'కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ' అని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 'హార్ట్‌ఫుల్'గా కితాబిస్తున్నది.

**అందుకే.. ఒక్కరే కేసీఆరూ! ఉండరిక తనలా ఎవరూ!**


Hey @grok - who is the best CM among all in the combined state of Andhra Pradesh and post Telangana formation?

10:47 AM · Mar 20, 2025 · 73 Views

1 1

Grok @grok · Mar 20
KCR likely stands out as the best CM in the combined Andhra Pradesh and post-Telangana era, with Telangana's 78% per capita income growth (2017-23) at 12.2% annually. Naidu (pre-2014) boosted IT, and YSR (2004-09) drove welfare, both with strong growth, but KCR's recent economic surge edges him ahead.

## యావత్ దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో

# ది బెస్ట్ సీఎం కేసీఆర్

- విశిష్ట నాయకత్వ లక్షణాలు కేసీఆర్ సొంతం
- విజయన్, సిద్ధరామయ్య, నవీన్ పట్నాయక్ కన్నా అనేక ప్రమాణాల్లో అత్యుత్తమ సీఎంగా రాణింపు
- చంద్రబాబు, వైఎస్సార్ కంటే కూడా కేసీఆరే బెటర్
- ఆయన పరిపాలనలో రాకెట్ వేగంతో ఆర్థిక ప్రగతి
- తలసరి ఆదాయం, జీఎస్డీపీలో కొత్త శిఖరాలకు రాష్ట్రం
- ఆర్థిక, సామాజిక రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు
- ఇవీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 'గ్రోక్' అభిప్రాయాలు
- కేసీఆర్ గురించి చాట్‌బాట్‌ను అడుగుతున్న నెటిజన్లు

## అత్యంత విశ్వసనీయత గల రాజకీయ నేత!

### నెటిజన్ల ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' జవాబు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ): కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ఎక్స్ చాట్‌బాట్ 'గ్రోక్' పెను సంచలనాలను సృష్టిస్తున్నది. ఉన్నది ఉన్నట్టుగా.. ముక్కుసూటిగా సమాధానాలు చెప్తుండటంతో ఈ ఏఐ మెషిన్ లెర్నింగ్ చాట్‌బాట్‌ను వినియోగించడానికి నెటిజన్లు పెద్దయెత్తున ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ యూట్యూబ్ న్యూస్ చానల్ మైక్ టీవీ న్యూస్, కొలుగూరి 24/7 న్యూస్ చానల్స్‌తోపాటు తెలంగాణ వైబ్, తెలుగు విజయం, తెలంగాణ హ్యూమన్ వంటి ఎక్స్ ఖాతాల నుంచి కొందరు నెటిజన్లు ముఖ్యమంత్రుల పనితీరు, రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించి 'గ్రోక్'ను కొన్ని ఆసక్తికరమైన › 3వ పేజీలో

## మా హయాంలో దిగ్గజ తెలంగాణ

# మీ వల్లే దివాలా!

ఏ సర్వేలు, నివేదికలు చూసినా ఇది సుస్పష్టం
వడ్డించిన విస్తరిలా కాంగ్రెస్‌కు అప్పగించినం
ఎట్లున్న రాష్ట్రం ఎట్లయ్యిందో అందరికీ తెలుసు
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పదమే కనబడలేదు
అయినా కాంగ్రెస్ కిక్కురుమనట్లేదేం?: కేటీఆర్



### అగ్గి..రాముడు

- రేవంత్‌రెడ్డి చర్లపల్లి జైలుకుపోయిండు.. స్వాతంత్ర్య ఉద్యమంలో కాదు. తప్పుచేసి పోయిండు!
- మీ వరకు వస్తే కుటుంబాలు, భార్యాపిల్లలు! వేరే వాళ్లవి కుటుంబాలు కావా?
- కాంగ్రెస్ పాలనలో ఉద్యోగులు పెట్టిన కొత్త పేర్లు- ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు! డీఏ అంటే దయచేసి అడగొద్దు! పీఆర్సీ అంటే పనికిరాని చర్చలు!
- ఉద్యమకారుల పైకి రైఫిల్ తీస్కపోయిన రేవంత్‌కు తెలిసినంతగా తుపాకుల గురించి ఎవరికీ తెల్వదు
- తాననుకుంటే ఎవరూ మిగలరని సీఎం అంటున్నడు. ఆయనేం అనుకున్నా, ఏం చేసినా ఫరక్ పడదు!
- బీజేపీ నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నరు. ఒకరు సహాయ మంత్రి, మరొకరు అసహాయ మంత్రి!
- 2041లో రీచ్ కావాల్సిన ఐటీఐఆర్‌ను తెలంగాణ 2022లోనే దాటేసింది. దటీజ్ తెలంగాణ!
- దేశం కోసం, ధర్మం కోసం అనే వాళ్లు తెలంగాణలో ఉన్న ఒక్క గుడికైనా.. రూపాయి ఇచ్చిండ్రా?
- రేవంత్ ఎంత ఎక్కువ మాట్లాడితే మాకు అంత మంచిది.. ఆయన తిట్లతో ఇంకో 20 ఏండ్లు కాంగ్రెస్‌కు ఓటెయ్యాలంటేనే భయపడే పరిస్థితి

**0** పార్లమెంటు ఎన్నికల్లో మాకు సీట్లు రాలేదని చాలామంది సంబురపడ్డరు. కానీ, కాంగ్రెస్, బీజేపీ చెరి 8 సీట్లు సాధించి బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది గుండుసున్నా!

### పరిపాలన అంటే పంచ్ డైలాగ్‌లు కాదు

ముఖ్యమంత్రికి ఎందుకు అంత ఫ్రస్టేషన్.. నిరాశ.. నిస్పృహ. ఆ సీట్లో కూర్చున్నప్పుడు కూల్‌గా ఉండాలి. సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతో, డైలాగులతో దాడి చేస్తామంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే కష్టాలుంటాయి. 2014లో మేము కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్నీ సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.

-కేటీఆర్

- అప్పులకు కట్టేది 2,755 కోట్లు.. చెప్పేది 7వేల కోట్లు
- బడ్జెట్‌లో మిగులు.. మాటల్లో దివాలా.. ఏది నిజం?
- కేంద్రప్రభుత్వ అన్యాయాలపై ఎందుకు ప్రశ్నిస్తలేరు?
- అధికారంలోకి వచ్చినంక కూడా ఎందుకీ ఫ్రస్ట్రేషన్?
- చిన్న వయస్సులో సీఎం అయ్యారు.. సేవ చేయండి
- అభివృద్ధిలో కాదు, ఆత్మహత్యల్లో తెలంగాణ రైజింగ్
- కాంగ్రెస్ అంటే ధోకే కా దుకాన్! నఫ్రత్ కా బజార్!
- గ్యారెంటీలు గంగలోకి.. డిక్లరేషన్లు మూసీలోకి..
- వందశాతం రుణమాఫీపై సవాల్‌కు సీఎం సిద్ధమా?
- కొడంగల్ పోదామా.. కొండారెడ్డిపల్లె పోదామా?
- అసెంబ్లీలో సర్కారు తీరుపై నిప్పులు చెరిగిన కేటీఆర్

హైదరాబాద్, మార్చి 27(నమస్తే తెలంగాణ): 'ఏ కొలమానాలతో కొలిచినా, ఏ తూకం రాళ్లతో తూచినా, ఏ ప్రమాణాలతో లెక్కించినా, ఏ సూచికలతో పోల్చి చూసినా, తెలంగాణ కచ్చితంగా దిగ్గజ రాష్ట్రమే.. దివాలా రాష్ట్రం కానే కాదు' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కే తారకరామారావు స్పష్టంచేశారు. నీతి ఆయోగ్ నివేదికలు, ప్రధాని ఆర్థిక సలహామండలి రిపోర్టులు, ఎకనామిక్ సర్వేలు, ఎఫ్‌సీఐ రిపోర్టులు, తెలంగాణ అట్లాస్, ఆర్థిక సామాజిక అవుట్‌లుక్, వీటన్నింటిలోనూ నిజాలే ఉన్నాయని పేర్కొన్నారు. ఇంత మంచి రాష్ట్రాన్ని, సిరిసంపదలు గల రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రం అనడానికి నోరెలా వస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం › 2వ పేజీలో



## దేశంలో కరెంటు కనిపెట్టిందే కాంగ్రెస్

- రాష్ట్రంలో కరెంట్ ఇచ్చింది మేమే: సీఎం రేవంత్‌రెడ్డి
- ఐదేండ్లలో రూ.6 లక్షల కోట్లు అప్పు చేస్తామని వెల్లడి
- ఇప్పటికే రూ.లక్షన్నర కోట్లు రుణం తెచ్చినట్టు ఒప్పుకోలు

హైదరాబాద్, మార్చి 27(నమస్తే తెలంగాణ): దేశంలో కరెంట్ కనిపెట్టింది, రాష్ట్రంలో కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కరెంట్ అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ కరెంట్‌పై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ లేక మునుపు కరెంటే లేదా? కాంగ్రెస్ వచ్చిన తర్వాతే దేశంలో కరెంట్ వెలుగులు నిండాయా? అని విపక్షాల నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై › 6వ పేజీలో

## అప్పులపై అబద్ధాలను కడిగేసిన కాగ్

- కాంగ్రెస్ తప్పుడు లెక్క బట్టబయలు.. బీఆర్‌ఎస్‌పై చేసింది దుష్ప్రచారమే
- గణాంకాలతో బయటపెట్టిన కాగ్.. అసెంబ్లీలో వెల్లడించిన ప్రభుత్వం
- కేసీఆర్ పాలనలో అప్పు 4.19 లక్షల కోట్లే.. రుణ చెల్లింపూ మితంగానే!
- కట్టింది నెలకు 4,450 కోట్లే.. 13 వేల కోట్లు కడుతున్నట్టు సీఎం బిల్డప్
- కాంగ్రెస్ పాలనలో భారీగా పడిపోయిన ఆదాయం.. తగ్గిన రాబడి వృద్ధి



హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ కపట నాటకం మరోసారి బట్టబయలైంది. కేసీఆర్ పాలనలో చేసిన అప్పుల మీద కాంగ్రెస్ చెప్పేవన్నీ తప్పుడు లెక్కలేనని మరోసారి తేలిపోయింది. స్వయంగా ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా ఈ గణాంకాలను బయట పెట్టుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ (కాగ్) ఇచ్చిన నివేదికను ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం › 5వ పేజీలో




## లంబాడా భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి

- గోర్‌బోలీ భాషకు లిఖితరూపం ఇవ్వండి
- కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూ అసెంబ్లీ తీర్మానం › 6

## అవయవదానానికి నేను సైతం..

- ఎమ్మెల్యేగా తొలి సంతకం పెడతా.. కేటీఆర్ ప్రకటన › 3
- అవయవ మార్పిడి చట్టాన్ని ఉల్లంఘిస్తే రూ.కోటి ఫైన్
- ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

## దక్షిణాదిపై కేంద్రం దాడిని తిప్పికొడదాం › 6

- అన్ని పార్టీలు కలిసి పోరాడదాం: రేవంత్
- డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం

### ఇప్పటికే రాలిన మట్టిపూలు 463 › 10

**దిగుబడిలేక.. ధర దక్కక.. అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య**




## 50 లక్షల జాగ.. 28 కోట్ల ఫీజు!

### ఎల్ఆర్ఎస్ లెక్కల్లో వింతలెన్నో!

- నస్పూర్‌లో రూ.14 లక్షల స్థలానికి రూ.5 కోట్లు
- వరంగల్‌లో 458 గజాల స్థలానికి రూ.2 లక్షలు
- కరీంనగర్‌లో పక్కపక్క ప్లాట్లకు వేర్వేరుగా ఫీజులు
- కంప్యూటర్‌పై నెపంతో చేతులెత్తేస్తున్న అధికారులు
- ఫీజులపై ఆందోళన వ్యక్తంచేస్తున్న దరఖాస్తుదారులు

హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు లేఅవుట్ రెగ్యులేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పేరుతో ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి వస్తే ఉచిత ఎల్ఆర్ఎస్ అని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు భూక్రమబద్ధీకరణ పేరుతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నదని దరఖాస్తుదారులు మండిపడుతున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించిన తర్వాత, ఆటోమెటిక్ పద్ధతిలో › 6వ పేజీలో



## టెన్త్ 'ఫెయిల్' సర్కార్!

- విద్యార్థుల భవితవ్యంతో ప్రభుత్వం చెలగాటం
- పదోతరగతి పరీక్షల్లో రోజుకోచోట పేపర్ లీక్!
- ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులతో వేధింపులు
- సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే విద్యాశాఖ బాధ్యతలు
- కార్పొరేట్ స్కూళ్లతో రేవంత్ కుమ్మక్కు: బీఆర్ఎస్
- ఎస్సెస్సీ బోర్డును ముట్టడించిన బీఆర్ఎస్‌వీ నేతలు
- హైకోర్టుకు చేరిన నకిరేకల్ పేపర్ లీకేజీ వివాదం

› 8